TSERC APP to be devlope

# త్వరలో విద్యుత్ నియంత్రణ మండలి యాప్

## ఏసీబీకి అనుసంధానిస్తాం: ఈఆర్‌సీ ఛైర్మన్ శ్రీరంగారావు

ఈనాడు డిజిటల్, కరీంనగర్: విద్యుత్ ఉద్యోగుల్లో అవినీతిని అరికట్టేందుకు త్వరలోనే విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) యాప్‌ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు మండలి ఛైర్మన్ శ్రీరంగారావు వెల్లడించారు. ఆ యాప్‌ను ఏసీబీకి కూడా అనుసంధానిస్తామని ఆయన 'ఈనాడు-ఈటీవీ'కి తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల్లోని అవినీతికి సంబంధించిన అంశాలను ఏసీబీ పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సెస్ పరిధిలో ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యుత్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామని.. చౌర్యం తదితర అంశాలను అది పరిశీలిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీపెయిడ్ మీటర్లు వినియోగించాలని 2016లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని.. వాటి అమలులో విద్యుత్ రంగ సంస్థలు వైఫల్యం చెందాయని శ్రీరంగారావు పేర్కొన్నారు. మీటర్ల వినియోగంతో చౌర్యాన్ని అరికట్టగలుగుతామని ఆయన పేర్కొన్నారు.